# అంతిమభాగ్యం

రచన:
లుంబూరు సత్యశ్రీ

"అవని ఆడదై పుట్టుబడులు
అడవి - పందై పుట్టుట మేలురా"

అని మా మాష్టారొకసారి హాస్యానికి ఉదహరణ పూర్వకంగా చెప్పేరు.

"ఆడదంటే అలుసు కాదోయ్
అవనిలో దేవతే"

అని ఒక సినీమాకవి చెప్పేడు. ఒక్కొక్కరి దృష్టిలో మా స్త్రీ జాతి అనేకవిధాలకనపడుతారు. నా దృష్టిలో మాత్రం రెంటినీ ఏకీభవిస్తాను. 'ఆడదాన్ని, దీన్ని నేను సాధించలేను అని అనుకోకూడదు. నేటికాలపు స్త్రీలకు సర్వహకులూ ఉన్నాయి. అంధకారంలోపడి పురాతన కాల పతివ్రతల్లా ప్రవర్తించాలంటే కలికాల స్త్రీలకు సాధ్యపడని విషయం. భర్త తనను అన్యాయంగా కొట్టినా, తిట్టినా; తనను విడనాడినా మూగజీవిలా జీవించకుండా ఉంటేదే భార్య. ఆ బాధభరించ లేక ఏనూతిలోనో, చెరువులోనో కొంతమంది పడతారు. చచ్చిసాధించేదెవరికి ? ఒక అలుసుభారం అవనికి తగ్గుతుంది. అంతేనా ? అందుకని పతివ్రతల్లా ప్రతివర్తిస్తే స్త్రీలకు సాధ్యపడని విషయం అని అన్నాను భర్తదేహంలో సగం భార్యలని శాస్త్రం చెబుతుంది. అందుచే ఒకరి కష్టసుఖాలో కరుపంచుకోవాలి. ఒకరి తప్పులో కరుసవరించుకోవాలి. మన స్త్రీలకు ప్రేమంటే అతి చాకగా తెలుసు. కాని కష్టాలొస్తే ఎలా ఎదుర్కోవాలో తెలియదు. వయసులో ఉన్న వరుడు కనపడ్డాడంటే సులువుగా మనపిచ్చివాడి వలలో పడతారు కానివాడి సంగతేమిటో, వాడి స్థితి ఏమిటో, వాడి భవిష్యత్తేమిటో తెలుసుకోరు. ఆ ప్రేమించే ప్రేమమూర్తి జాడ తెలియపోయే సరికి మృత్యుముఖాన్ని పడబోయే మనోవ్యధతో కృశ్శిపోవటం ఇది మన భారతజాతి స్త్రీల లక్షణం.

అది యొక ఇరవై పూరిండ్లు గల పల్లెటూరు. దాని చుట్టూ ఒక పెద్ద తోటఉంది. రాత్రి పదకొండు గంటలయింది. పగలెల్లా బడలికతోనున్న భారతి ప్రశాంత నిద్రలోతేలి యాడుచున్నది. సూర్యుని కాంతికి వేడెక్కియున్న భారతికి చల్లదనానికై జిడిజిడివానకురుస్తున్నది. ఆ అంధకారాన్ని దూసుకుంటూ మిణుగురు పురుగులా ఒక్కటే ఒక్కదీపం చివరనున్న పూరింటిలోనుండి వస్తుంది. ఆ ఇంటిలో ముప్పైరెండేండ్ల ప్రాయంగల ఒక తలచెడిన యువతి ప్రతిక్షణమూ భయంకరమైన దగ్గు దగ్గుచూ ఒక మంచపై పరుండియున్నది. ఆమె ప్రక్కలోనే పన్నెండేండ్ల వయసుగల ఆమె బిడ్డడు పరున్నాడు. అతని ముఖం ప్రశాంతంగా ఉంది. తల్లి తాలుకు మూలుగులు; దగ్గు అతనికేమీ చలింపజేయలేదు. పాపం ! పసిప్రాయంలోనున్న అతనికేం తెలుసు ? ప్రశాంతంగా నిద్రిస్తున్నాడు. ఆమె ఎడమవైపునే ఒక ప్రమ్మిదములో ఆముదపు దీపం వెలుగుచుంది. బయటనుండి వచ్చేగాలికి ఒకసారి తగ్గుచూ కాలుచున్నది. చీకటికి తోడుగా హోరుమని వర్షంకురుస్తున్నది. గాలికి తలుపులు టప, టప కొట్టుకుంటున్నాయి.

పన్నెండు దాటింది! ఒంటిగంట దాటింది!

ఒక్కసారి దీపం గిలగిలకొట్టుకుంటూ ఆరిపోయింది, బాలునికి మెలకువవచ్చి "అమ్మా!" అంటూ కేక వేశాడు.

ప్రక్క తడిమి చూచేడు. కాని అమ్మప్రక్కలో లేదు!

"అమ్మా!" అని మళ్ళీ భయంకరంగా కేక వేశాడు. ఎదురుగా తొలుగుపైనున్న తెల్లబట్టని చూచేడు. ఒక్కసారిగా మంచంపై కూర్చొని కళ్లు మూసుకుంటూ "అమ్మా!" అని అరిచేడు. మళ్లీ ధైర్యం తెచ్చుకున్నాడు.

"అమ్మా! అమ్మా!" అని ఏడుస్తూ మెల్లగా తలుపువద్ద కొచ్చేడు. హోరుమని గాలివర్షం ఇంటిలో ప్రవేశిస్తుంది.

"అమ్మ! అమ్మా! అని ఏడుస్తూ గట్టిగా కేక వేసేడు. కాని అమ్మ జాడే కానరాలేదు. వెనుక నేదో

(తరువాయి 22 వ పేజీ)

(17 వ పేజి తరువాయి)

"దబ్" మని శబ్దం వినిపించింది. ఒక్కసారి తృళ్ళి పడి "అమ్మా!" అని కేక వేసేడు.

మళ్ళీ ధైర్యం తెచ్చుకుని అక్కడ అమ్మ ఉండే మోనని వచ్చిచూచేడు. ఒక మట్టిపాత్ర చిదిగిఉంది. రెండెలుకలు పారిపోతున్నాయి. నిరాశతో మళ్లీ తలుపువద్దకొచ్చి,

"అమ్మా! అమ్మా!" అని పిల్చేడు.

"అమ్మ! అమ్మ! అమ్మ!" అని ఏడుపు మొదలు పెట్టేడు. వర్షం తగ్గుతుంది. కాని గాలిమాత్రం అలానే ఉంది. బయట వెతుకుదామని బయటికి వచ్చేడు. గాఢాంధకారంగా ఉంది. ఒక్కొక్కసారి వెల్తురు వస్తుంది. మెరుపులు మెరుస్తున్నాయి. ఉరుములు ఉరుస్తున్నాయి. మళ్లీ తలుపువద్దకొచ్చి-

"అమ్మా! అమ్మా!" అని పిలవటం అరంభించేడు. మళ్లీ గుండెధైర్యం చేసుకుని చిన్న వర్షతుంపర్లలో మెల్లగా నడుచుకుంటూ "అమ్మా అమ్మా" అని పిలుస్తూ తోటలో ప్రవేశించేడు. ఆ తోటలో నుండి జలజలమంటూ ఒక బట్టి ప్రవహిస్తుంది. దానిప్రక్కనే ఒకమామిడి చెట్టుంది. ఆ చెట్టువద్ద ఏడుస్తూ నిలపడ్డాడు. అంతలో ఏదో వెలుగు అతనిపై పడింది. "అమ్మా!" అని భయంకరంగా కేక వేశాడు. మళ్ళీ వెలుతురు లేదు. ఎవరో వ్యక్తిదగ్గరగా వస్తున్నాడు. ఆ అబ్బాయి భయంగా, తీక్షణంగా అటు చూస్తున్నాడు. ఆ వ్యక్తి బాలుని సమీపించి-

"ఎవరు నువ్వు?" అని గర్జించేడు. ఆగర్జనకు బాలుడు జజ్జరిల్లి తడబడుతూ, 'నేను... నేను...మా అమ్మ...మా అమ్మ...కనపడలేదు' 'అమ్మ...' అని ఏడవ నారంభించేడు.

దొంగ దొంగతనం చేసినా అతనిలో దయాదాక్షిణ్యాలు నశించి పోవని మనం అనేక పుస్తకాల్లో చదివేం. ఏడుపువిని దొంగమనసు వెన్నలా కరిగిపోయింది. చేతిలోనున్న టార్చిలైట వేశేడు. బాలుని వెనుక నే చెట్టు మొదలు వద్ద తలక్రిందుగా ఒక స్త్రీ పడి ఉంది.

"వెనక్కు చూడు" అన్నాడు దొంగ. బాలుడు 'అమ్మా' అని కెవ్వన కేక వేసి అమ్మవద్దకెళ్లి పడ్డాడు. 'అమ్మా! అమ్మా!' అనిమీదపడి ఏడుస్తున్నాడు. ఆమె ప్రక్కనే మలంవిడిచి ఉంది. మలం విడవటానికి కొచ్చిందని దొంగ, బాలుడు తలంచేరు. 'ఈ టార్చి వెయ్యి' అని బాలునికి టార్చి ఇచ్చేడు దొంగ.

'నాకు వెలిగించటంరాదు రాదు' సరే అని జేబులో టార్చి ఉంచి ఆమె ముక్కువద్ద చేయి పెట్టి చూచేడు దొంగ. గుండెపై చేయి వేసి చూచేడు.

'మీ అమ్మ చనిపోయింది బాబూ' అన్నాడు.

'ఆఁ అమ్మ చనిపోయిందా! అమ్మా!' అంటూ మీద పడ్డాడు. "ఇచ్చటి కెందుకొచ్చేవమ్మా? నన్ను విడిచి ఎందుకొచ్చేవమ్మా? నన్నొక్కడ్ని విడచి వెళ్లి పోయావా? నేనెలా బ్రతికేదమ్మా? అమ్మా!" అని బుర్ర కొట్టుకున్నాడు. 'నాఅమ్మపోయేక మరి నే నెందుకు? నేనూ మాఅమ్మతో చచ్చిపోతాను.'

"తప్పు నాయనా నువ్వు అలా అనకూడదు. ఆమె ఆత్మకు శాంతికలగాలని నీవు దేవుని ప్రార్థించాలి గానీ నీవు చచ్చిపోతానంటే ఆమె ఆత్మశాంతి గురించి ఎవరు ప్రార్థిస్తారు. చిన్నవాడివి నీకు తెలీదు."

'అయితే నేను లేకపోతే మాఅమ్మకు శాంతి ఉండదా?'

'ఉండదు నాయనా?'

'అయితే నాకు ఎవ్వరూ లేనిదే నే నెలా జీవించేది?'

'నీకు మరెవ్వరూ లేశా?'

"అయితే నాతోరా మాఇంటివద్ద హాయిగా ఉందువు'

'మీతోనా? మీ రెవరో నాకు తెలీదు. మిమ్మల్ని చూస్తే నాకు భయం వేస్తుంది. వద్దు నేనొక్కడ్నే మాఇంటిలో ఉంటాను.' 'భయంలేదు నాయనా నాతోరా-మాఇల్లు చాలా పెద్దది. దాన్లో మంచిపూల తోటలూ అవి ఉన్నాయి. నీకు తోడుగా మా అమ్మాయికూడా ఉంది. ఇద్దరూ హాయిగా ఆడుకుందురు గాని రాబాబూ

* * * *

ఎనిమిది సంవత్సరాలు గడిచేయి. ఇప్పుడు బాబు

ది. ఏలో ప్రవేశించేడు. రామనాథం కూతురు లక్ష్మి స్కూలుఫైనల్ చదువుతుంది. ఆ విశాల భవనంలో ఇద్దరూ కలసి మెలసి తిరుగుతుంటారు. ఒకరినొకరు ఎప్పుడూ వాడరు. ప్రేమికులు మనసులలో అనేకమైన ఆశాసౌధాలు నిర్మించుకుంటారు. కాని తుది నిర్ణయం ఎలా ఉంటుందో చెప్పలేం. లక్ష్మి బాబును గాఢంగా ప్రేమిస్తుంది. బాబుకు మాత్రం లక్ష్మిపై ప్రేమ ఉంది. కాని ఎట్టి ప్రేమో తెల్పలేదు. గుప్తంగా దాచిపెట్టేడు. రామనాథంగారికి క్షయ వ్యాపించింది. కఠిన పరిస్థితిలోఉన్నాడు. లక్ష్మి, బాబు సేవలు చేస్తున్నారు. రాత్రి పన్నెండుగంటలయింది. పున్నమ చంద్రుడు పచ్చనికాంతిని వెదజల్లుచున్నాడు. మేడపైగదిలో రామనాథం పరున్నాడు. చాలాసేపు బాధపడి ఇప్పుడే నిద్రపట్టుటచే గాఢమైన నిద్రలో ఉన్నాడు రామనాథం. తన మంచాని కిరుప్రక్కలా ఒక్కొక్క మంచంపై లక్ష్మి, బాబు పడుకున్నారు. లక్ష్మికి మెలుకువ వచ్చింది. ఒకసారి వొళ్లు విరుచుకుంటూ తనతండ్రి వైపుచూచింది. ప్రశాంతంగా పడుకుని ఉన్నాడు. బాబువైపు చూచింది. బాబుకూడా అంతే. అటు ప్రకృతివైపు చూచింది. ప్రకృతి అంతా ప్రేమికులపాలిటి స్వర్గంలోకంలో కనపడుతుంది. అటువంటి సమయం ఏకాంతజీవికి విషాదాన్నిస్తూ, పూర్వస్మృతులు జ్ఞాపకాన్ని తెస్తుంది. ప్రేమికద్వయానికి ఆనందాన్ని సమకూరుస్తూ భావిజీవితాన్ని స్ఫురణకు తెస్తుంది. లక్ష్మికి అటువంటి ప్రశాంతసమయాన్ని తూలనాడటానికి మనస్కరించలేదు. మెల్లగా లేచి మంచంపై కూర్చుంది. బాబు మంచంవద్ద కెళ్లికూర్చుంది. కొంతసేపు కూర్చొని మళ్లీ బాబువద్దకొచ్చి మెల్లగా తట్టింది. బాబు త్రుళ్లిపడిలేస్తూ 'ఎవరు?' అని అన్నాడు.

'అఁ... నేను' అని జంకుతూ అంది.

'ఎవరూ! లక్ష్మి! ఏం లక్ష్మి' అని తొందరగా లేస్తూ నిల్చున్నాడు. లక్ష్మిమాట్లాడకుండా నడుస్తుంది. ఆమె వెనకనే బాబు నడుస్తున్నాడు. మేడ చివరిభాగానికొచ్చి నిలబడింది. బాబుకూడా ఆమె ప్రక్కనిల్చున్నాడు. స్వచ్ఛమైన వెన్నెలవారిముఖాలపై ప్రకాశిస్తుంది.

'ఎందుకు లక్ష్మి' అన్నాడు. మౌనంగా ఊరుకుంటూ చంద్రునివైపు చూస్తుంది.

'అయితే నన్నెందుకు పిలిచావ్ లక్ష్మి'

'నేనొక టడుగుతాను చెప్తావా బాబు?'

'తెలిస్తే చెప్తాను''

'నువ్వెరికీ ప్రేమించదలచుకోలేదా బాబు?'

'ఎందుకు ప్రేమించదలచలేదు. అందరినీ ప్రేమిస్తున్నానే!'

'అదికాదు. నువ్వెరినీ పెళ్లి చేసుకోతల్చలేదా?'

'అవసరం రాలేదు లక్ష్మి'

'అయితే ఎప్పుడూ ఇలాగే వుంటావా?'

'ఏమో చేప్పలేను'

'అయితే నన్నిన్నాళ్లు ప్రేమించలేదా బాబు'

'ప్రేమిస్తున్నాను లక్ష్మి. కాని అది ఆ ప్రేమ లేదు. గౌరవ, అభిమానంతో కూడిన ప్రేమం-నన్ను నీవు ప్రేమిస్తున్నావాలక్ష్మి'

'అవును బాబు'

'అయితే ఇకనైనా ఆప్రేమ విడుమకో లక్ష్మి'

'కారణం?'

'కారణానికి చాలాఉంది లక్ష్మి. ముఖ్యంగా నేనొక ... నాకెవ్వరూలేరు. నాలాంటివాడ్ని ఎందుకు ప్రేమిస్తావు. మోసపోకులక్ష్మి. నాలాంటి పేదవాడ్ని ప్రేమిస్తే నీకేమి సౌఖ్యం ఉండదు.'

'నీకింతకుముందు ఎవరూ లేరాబాబు?'

'ఎవరూలేరు. నాగాధ చెప్తాను విను లక్ష్మి.'

'మాతల్లికి తన తల్లిదండ్రి చనిపోయేటప్పుడు తండ్రి గడించిన ఆస్తితో విజయవాడలో నివసిస్తుందేది. అప్పటి కామెకు ఇరవై సంవత్సరాలుంటాయి. ఇంకా వివాహం కాలేదు. అప్పుడు ఎవరో ఒకాయన వచ్చి ఆ ప్రక్క ఇంటిలో భసచేసాడు. మా అమ్మ అతను గాఢంగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకున్నారు. అతనిపేరు సోమసేఖర్ రావుగారు. తను డాక్టర్ని అని మాఅమ్మతో చెప్పారట. కొన్నాళ్లకు మాఅమ్మ గర్భం దాల్చింది. ఒకనాడు ఇద్దరూషికారు వెళ్ళి వంతెనమీదనుండి వస్తుండగా ఉన్నట్టుండి ఆయన ప్రవాహంలో దూకారట. మా అమ్మ కెవ్వుమని కేక వేసింది. కాని మరి ఫలితం లేకపోయింది. అతనెందుకు

దూకారో మాఅమ్మకర్థం కాలేదు. తరువాత నేను బెజవాడలోనే పుట్టాను. ఆస్తి అంతా చెల్లిపోయింది. ప్రక్క పల్లెటూరులో నివాసం ఏర్పరిచింది. అక్కడే పదేళ్లవరకు పెరిగాను. తరువాత కథ నీకర్థమయ్యే ఉంటాది లక్ష్మి మా నాన్నవంతెననుండి దూకినప్పుడు మా అమ్మకూడ దూకి ఉంటే చాలాబాగుండు నని విచారిస్తున్నాను లక్ష్మి' అంటూ రెండూ కన్నీళ్లు కార్చాడు.

'అర్థమయింది బాబు-మరి చెప్పకు. నీవేఅలాంటి కష్టాలు పడలేదు. నాదికూడా నీలాంటికథే.'

'అంటే నీవుకూడా కష్టాలుపడ్డావా?' 'అవును బాబు. నేనీరామనాథంగారి కూతుర్ని కాదు. నేనూ నీలాగే తీసుకురాబడ్డాను. నాకథ చెప్తావిను!

మాతల్లికూడ ఒక ధనవంతుల ఇంటిలో పుట్టింది. ఆమెకు 'నా' అన్నవాళ్ళెవరూ లేరు. ఆ ప్రక్క ఇంటిలోనే ఒక సిపాయి నివసిస్తున్నాడు. ఆమె కప్పటికింకా పెళ్లికాలేదు. వాళ్లపూర్వీకులు కులంలో వెలి వేయబడ్డారని ఆమెకే సంబంధాలు వచ్చేవికావు. ఎవరైనా డబ్బుకాశించి వచ్చినా మా అమ్మ ఇష్టపడేది కాదు. స్వార్థరహితంలేని ఆ సిపాయిలో కొన్నిమంచి గుణాలు కనిపెట్టింది మా అమ్మ. కాని మనసీయలేదు. మా అమ్మని అతనే బలవంతాన్ని ఒప్పించి పెళ్లిచేసుకున్నాడు. పెళ్లయాక కొన్నాళ్లు బాగనే నివసించారు. తరువాత నేను పుట్టాను. నేను పుట్టిన ఆరు మాసాలనాడు ఒక పోలీసులు ఇంటిలో ప్రవేశించి మా నాన్నను తీసుకుపోయేరు. ఎందుకుతీసుకు పోయారో మా అమ్మకు తెలియలేదు. అండమాన్ దీవులకు మా నాన్నని పంపించేరని తెలిసింది. మాఅమ్మ తాలుకు ఆశాసౌధాలు అమాంతంగా కూలిపోయేయి. రెండేళ్లు గడిచేయి. కాని మానాన్న రాలేదు. ఉన్న డబ్బంతా ఖర్చయిపోయింది. ఆ యిల్లుమార్చి మరొక వీధిలో ఒక పూరి గుడిసెలో నివాసం పెట్టింది. మరి రెండేళ్లు గడిచేయి. మానాన్న రాలేదు. ఇంకొక నాలుగేళ్లు గడిచేయి. మానాన్న రాలేదు. ఇక నాన్న రాడనుకుని అమ్మ నిశ్చయించుకుంది. ఒక్కొక్కరోజు తిండికి కూడ అవస్థపడవలసి వచ్చింది. ఆఖరికి ముష్టెత్తుకోవలసివచ్చింది. మా అమ్మ ఇక సహించలేకపోయింది. అంత పెద్దబ్రతుకు బ్రతికి ముష్టెత్తుకోటమా అని ఒకనాడు రాత్రి నేను పడుకుని ఉండగా లేచివెళ్ళిపోయింది. నాకు కొంతసేపటికి తెలివివచ్చింది. లేచిచూచేను. అమ్మలేదు. 'అమ్మా' అని ఏడుస్తూ వంతెనవైపు పరుగెత్తాను. 'ఈనీచ బ్రతుకుబ్రతికేకంటే ఏనదిలోనో దూకితే మంచిది.' అని ముందురోజే మా అమ్మ తనపూర్వగాథ చెప్తూ నాతో అన్నది. ఆఅనుమానంతో అంతపనీ చేస్తుందేమోనని వంతెనవైపు పరుగెత్తాను. అప్పుడే అమ్మవంతెనలో దూకింది. నేనూ వంతెనలో దూకబోయాను. కాని అప్పుడే ఎక్కడనుండో అలసిపోతూ పరుగెత్తుకుంటూ వచ్చి నేను పడిపోతుండటం చూచి, నన్ను చంకలోవేసుకుని పరుగెత్తుకుంటూ తీసుకు వచ్చారీ రామనాథంగారు. తరువాత ఇక్కడ ఈమె కూతురులాగే ప్రవర్తిన్నాను.' అంటూ ఒక వేడిని నిట్టూర్పు తీసింది.

'మన ఇద్దరి కథలూ ఒకలాంటివేలక్ష్మి. నీవూ కష్టజీవివే...సరే ఎప్పటికైనా నిన్నే పెళ్లిచేసుకుం

అప్పులు

రూపాయలు 1000 వర్కు మీ సొంత చేవ్రాలు పైన అడమానము కాని శెక్యూరిటీలు కాని లేక అప్పులు యివ్వబడును. యెందరో యీ అవకాశమును పొంది యున్నారు.

వివరాలు యింగ్లీషులో వ్రాయండి.

**BOMBAY MERCANTILE Co.,**

**BOMBAY - 23.**

టాను లక్ష్మీ' అంతలో వెనకనుండి 'అబ్బా' అనికేక వినపడింది. ఇద్దరూ పరుగెత్తుకుంటూ లోపలకుపోయి చూచేసరికి తలుపువద్ద రామనాథం తెలివితప్పిపడి ఉన్నాడు.

'బాబాయ్' అంటూ లక్ష్మి అరిచింది. ఇద్దరూ అతన్ని మోసుకుని మంచంపై పరుండబెట్టేరు. కొంత సేపటికి రామనాథం తెలివితెచ్చుకుని మూలుగు చూ-

'మీసంభాషణ అంతా విన్నాను బాబూ' అని అనేసరికి, బాబు లక్ష్మి ఒకరిమొఖారొకరు ఆశ్చర్యంగా చూచుకున్నారు.

''మీరు మీ ప్రేమలు విరమించుకోవాలి నాయనా'

'బాబాయ్' అని లక్ష్మీకేక వేసి, 'మేమిద్దరం గాఢంగా ప్రేమించుకున్నాం బాబాయ్!'

'కాని వీలుకాదు లక్ష్మి-తొలుత నా ఉద్దేశం కూడా అంతే. మిమ్మల్నిద్దర్నీ ఒక ఇంటివాళ్ళని చెయ్యాలనే నాఅభిప్రాయం. కాని కథతారుమారయింది లక్ష్మీ'

''ఏం బాబాయ్''

'చెప్తాను జాగ్రత్తగా వినండి. ఈకథ అంతటికీ కథానాయకుడు ఒక ఘరానా గజదొంగ. అతడెన్నో దొంగతనాలు చేసేడు. ఎన్నోహత్యలు చేసేడు. కాని అతన్నెవరూ పట్టుకోలేకపోయేరు. దేశం అంతా సుధీర్‌సింహా అంటె సింహస్వప్నంలా ఉండేది. పోలీసులెన్నిప్రయత్నాలు చేసేరు. అతన్నిపట్టుకోలేకపోయారు. ఇదంత ఇరవైఏండ్ల క్రిందటిగాథ. అప్పుడతను ఒకఅమ్మాయి ఇంటిప్రక్కను ఉండేవాడు. ఆ అమ్మాయి అతన్ని ప్రేమించింది.

అతనుకూడా ఆమెని ప్రేమించాడు. సుధీర్ సింహా అంటే ఆమెకు తెలుసు. ఆ సుధీర్‌సింహా అతనే అని ఆమెకు తెలీదు. తనొక డాక్టర్‌ని అని ఆమెతో చెప్పాడు ఇద్దరూ పెళ్లిచేసుకున్నారు. ఆమె కొన్నాళ్లకు గర్భం దాల్చింది. వారొకనాడు షికారు వెళ్తున్నారు. అంతలో పోలీసులు కొంతదూరంలో రావటం చూచాడు. పోలీసులకు అతనికి రూపం తెలును అంతకుముందు పోలీసులువస్తే మెల్లగా తప్పించుకునేవాడు. కాని ఆ రోజు తప్పుకోడానికి వీలు చిక్కింది కాదు. అందుచే వంతెననుండి నీటి ప్రవాహంలో దూకాడు. అన్నివిద్యలూ తెలీనిదే దొంగకాలేడు. అతడికి బాగా ఈతవచ్చు. ఈదుకుంటూ ఈ గ్రామం వచ్చాడు. పాపం ఆమె అతను చనిపోయాడని అనుకుండికాబోలు, కాని ఆ పాపాత్ముడికి చావు అంత తేలిగ్గా రాదు. తరువాత అతనామె గురించి అన్వేషణ కూడా చేయలేదు. పాపం ఎంత దుఃఖించిందో, తరు

11×5

అందవతుల ఆదరణ పొందినది




ఒరిజినల్ వెజిటబుల్ హేరాయిల్ మీరు వాడితే అది మీ కురులను అందపరిచి నిగనిగలాడు శిరోజములను దట్టముగా పెంచును అనేక శిరోజ వ్యాధులను రూపుమాపి శీఘ్రముగా వెంట్రుకలను వృద్ధిపరచును అది చల్లదనము కలిగించి మనసు ఆహ్లాదకరముగా వుండును, దాని మనోహరమైన సువాసన మిమ్ము ఆనంద పరిసరములలో నుంచును.

వ్యాపార భోగట్టాలకు వ్రాయండి :

దయాకాస్మెటిక్సు (ఇండియా) లి,
అమింజకరై, మద్రాసు-29.

వాత పన్నెండు సంవత్సరాలు గడిచేయి. ఒకనాడు ఒక లక్షాధికారియైన కోమటి ఇంటిలో డబ్బు కాజేసి ఒకతోటలోనుండి వస్తుండగా ఈ బాబు తల్లిగురించి ఏడుస్తూ కనపడ్డాడు. అప్పుడైనా అతనామెను పోల్చలేకపోయాడు. నలుదిశలు గాఢాంధకారంగా ఉంది. చేతిలో టార్చి ఆ సమయానికి వెలిగించటం అయింది కాదు. పాపం ఆమె అతనివలనే అలా దిక్కులేని చావుచచ్చింది. అతనదే ఆ రిసారి కలవటం.

"నాన్నా! అయితే మీరే అన్నమాట మా నాన్న?"

'ఆ! అవును నాయనా. ఆ పాపాత్ముడ్ని నేనే. ఇంకా చాలాఉంది చెప్తాను విను నాయనా'

'వంతెననుండిదూకి ప్రవాహంలో ఈదుకుంటూ వచ్చి ఈ గ్రామంలో సిపాయివేషంలో మకాం పెట్టాను. నా ఇంటిప్రక్కనే కులం నుండి వెలివేయబడి సంబంధాలురాక మంచి ఆస్తితో అమ్మాయి నివవస్తుండేది. కాని నేనామె ధనాని కాశించలేదు. నేనెప్పుడూ స్వార్థం చూచుకునే వాడ్ని కాదు. ధనవంతులవద్ద, దోచి పేదలకు దానంచేసేవాడ్ని. అదైనా అన్యాయం అని ఇప్పుడు తెలుసుకున్నాను. వారైనా కష్టపడితేగాని సంపాయించలేరుకదా! నేనామెకు మంచిమాటలచే ఒప్పించి పెళ్ళిచేసుకున్నాను. తరువాత కొన్నాళ్ళకు ఒకకూతురు జన్మించింది. పిల్లల పుట్టిన ఆరుమాసాలనాడే పోలీసుల కంటబడ్డాను. పోలీసులు నాఇంటికివచ్చి బేడీలువేసి తీసుకుపోయారు. అండమాన్ దీవులకుపంపించేరు. అండమాన్ దీవులలో అయిదేళ్ళుఉన్నాను తిరిగివచ్చి తిన్నగా ఆమె వెళ్ళేను. కాని ఆఇంటిలోఇంకెవరో ఉన్నారు. ఆ ఇంటివారిని కనుక్కుంటే మాకు తెలీదన్నారు. నిరాశచెంది చనిపోయి ఉంటుందనుకుని ఆమెగురించి మరిఅన్వేషణ చేయలేదు. రామనాథం అని పేరుపెట్టుకుని మళ్ళీ నావృత్తి నేసారంభించేను. తరువాత మూడు సంవత్సరాలనాడు, ఒకజమీందారు ఇంటిలో దొంగతనంచేసి వెనుకనెవరో వెంబడించుటచే పరుగెత్తి వస్తుండగా నాలక్ష్మినీటిలో దూకబోతుండటం చూచి ఆమెను ఒక చేత్తో పట్టుకుని పరుగెత్తుకుంటూ వచ్చాను. ఎందుకు దూకబోయావని ఆమె నడిగాను. ఆమె జవాబు చెప్పలేదు. సరే కడుపు మంటచే దూకబోయింది కాబోలని, అంత శ్రద్ధగా అడగలేదు. ఆఖరికి ఈరోజు ఈ రహస్యం వెలువడింది. ఇప్పటికి మీ వరుసలు అర్థమయాయా నాయనా!

'అన్నాయ్...క్షమించు అన్నాయ్. అనవసరంగా నీ మనసు చెడగొట్టేను' అని బాబు రెండు చేతులూ పట్టుకుంటూ బ్రతిమాలింది.

'అలా నీవు చేయబట్టే మన నిజాలు బయటపడ్డాయ్ చెల్లీ' రామనాథం దగ్గుచూ, 'ఇన్నాళ్ళు ఎందరినో కష్టపెట్టి, ఎందరినో హతమార్చి దొంగవృత్తితో ఎంతోధనం సంపాయించాను. కానీ ఆ భాగ్యం అంతా వట్టిపాపపు భాగ్యం! ఆఖరికి నాఅసలు భాగ్యరేఖలు దొరికాయి. ఇద్దరిస్త్రీలకు అన్యాయం చేసాను. నామనస్సుకు శాంతి అంటూ ఉండదు. లక్ష్మీ బాబూ! నన్ను క్షమిస్తారు కదు నాయనా. క్షమించరూ? అవును. ఎందుకు క్షమిస్తారు? సరే క్షమించవద్దు.

పక్కా గజదొంగ అనిపించుకున్న సుధీర్ సింహా నేనే!

మీ అమ్మను అన్యాయంచేసిన డాక్టర్ సోమశేఖర్ నేనే!

మీఅమ్మను మోసం చేసిన సిపాయిని నేనే! తరువాత రామనాథం అనేపేరుతో ఘరానా గజదొంగ అనిపించుకున్న పాపాత్ముణ్ణి నేనే!

ఇక నన్నెవరూ పట్టలేరు!

ఎవరూ పట్టలేరు! అహః వ్వావ్వావ్వా వ్వా" అని గట్టిగా నవ్వుచూ ఒకసారి తలపైకెత్తి ప్రక్కకు వాలేడు

'నాన్నా!' అని లక్ష్మి, బాబు కేకవేసేరు.

(సమాప్తం)

